# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణా సంస్థ, తెలంగాణ

## 10వ తరగతి ప్రశ్నాపత్రం రూపకల్పన – మార్గదర్శకాలు

## ఇతర మాధ్యమాల విద్యార్థులకు (ద్వితీయ భాష – వెన్నెల) - తెలుగు

## (అ) భారత్వ పట్టిక

| సామర్థ్యం | మార్కులు (80) | ప్రశ్నలకు మార్కులు |
|---|---|---|
| I. అవగాహన ప్రతిస్పందన | 20 | |
| 1. పరిచిత గద్యం<br>2. పరిచిత పద్యం (చుక్కగుర్తు గల పద్యాలు)<br>3. అపరిచిత గద్యం / పద్యం / గేయం / కవిత | (05)<br>(05)<br>(10) | 5x1మార్కు=5<br>1x5 మార్కులు =5<br>5x2 మార్కులు =10 |
| II. వ్యక్తీకరణ – సృజనాత్మకత | 40 | |
| 1. లఘు సమాధాన ప్రశ్నలు<br>2. వ్యాసరూప ప్రశ్నలు<br>అ) పద్యభాగం ప్రశ్నలు<br>ఆ) గద్యభాగం ప్రశ్నలు<br>3. సృజనాత్మక ప్రశ్నలు | (16)<br><br>(08)<br>(08)<br>(08) | 4x4 మార్కులు =16<br><br>1x8 మార్కులు =8<br>1x8 మార్కులు =8<br>1x8 మార్కులు =8 |
| III. భాషాంశాలు – (MCQs) | (20) | |
| 1) పదజాలం<br>2) వ్యాకరణాంశాలు | (10)<br>(10) | 10x1మార్కు=10<br>10x1మార్కు=10 |

**10వ తరగతి ద్వితీయ భాష – తెలుగు**

**ప్రశ్నాపత్రం – మార్గదర్శకాలు**

**(**10th class 2nd Language Telugu Question Paper Guidelines)

- ప్రశ్నాపత్రం తయారీలో ముందుగా భాషా సామర్థ్యాల ఆధారంగా నిర్దేశించిన భారత్వ పట్టిక **(**Blue Print)ను పరిశీలించి అవగాహన చేసుకోవాలి.
- ప్రశ్నల రకాల వారీగా రూపొందించి భారత్వాన్ని **(**weightage of type questions) ఖచ్చితంగా పాటించాలి.
- పాఠ్యపుస్తకంలో అభ్యాసాలలో ఇచ్చిన ప్రశ్నలకు పదజాలాన్ని, వ్యాకరణాంశాలలో ఇచ్చిన ఉదాహరణను ప్రశ్నాపత్రంలో నేరుగా ఇవ్వరాదు.
- ఆయా పాఠశాలలో వ్యాకరణాంశాలలో చర్చించిన విషయాలు / భావనల ఆధారంగా ప్రశ్నలు ఇవ్వాలి.
- గైడ్లు, స్టడీమెటీరియల్స్, క్వశ్చన్ బ్యాంకులు నుండి ప్రశ్నలు సేకరించి ఇవ్వరాదు.
- జవాబులు బట్టి పట్టి రాసేలా ప్రశ్నలు ఉండకూడదు.
- ప్రశ్నాపత్రంలోని ప్రశ్నలు విద్యార్థులను ఆలోచింపచేసేవిగా, వారి అవగాహనను పరిశీలించేవిగా ఉండాలి.
- ఇచ్చిన ప్రశ్నలలో **50**% ప్రశ్నలు సరాసరిగా అందరూ చేసే విధంగా ఉండాలి. **30**% ప్రశ్నలు సాధారణ స్థాయికన్నా కొంచెం కాఠిన్యతా స్థాయి **(**critical)లో ఉండాలి.
- ప్రశ్నలలో స్పష్టత ఉండాలి. చదవగానే ప్రశ్న అర్థమయ్యేలా ఉండాలి.
- ద్వితీయ భాష తెలుగు మొత్తం **80** మార్కుల ప్రశ్నాపత్రం ఉండాలి.
- ఇందులో Part-Aలో **60** మార్కులకు Part-Bలో **20** మార్కులకు ఇవ్వాలి.
- Part-Aలో అవగాహన ప్రతిస్పందన, వ్యక్తీకరణ, సృజనాత్మకత సామర్థ్యాలకు చెందిన ప్రశ్నలు ఇవ్వాలి.
- Part-Aలో అవగాహన ప్రతిస్పందన సామర్థ్యంలో పరిచిత గద్యం **(**known passage**)** పరిచిత పద్యం అపరిచిత పద్యం / గేయం / గద్యం / కవిత మొదలైనవి ఇవ్వాలి.
- Part-Bలో భాషాంశాల **(**పదజాలం-వ్యాకరణం**)**కు చెందిన ప్రశ్నలు ఇవ్వాలి. ఇవి బహుళైచ్ఛిక **(**MCQ) రూపంలోనే ఉండాలి.

**ప్రశ్నల స్వభావం**

I. **అవగాహన ప్రతిస్పందన**

1. **పరిచిత గద్యం** 5x1=5 **మార్కులు**

- పరిచిత గద్యంలో ఉపవాచకానికి చెందిన పేరాలను ఇవ్వాలి.
- ఇవి **8** నుండి **10**వాక్యాలతో కూడినవై ఉండాలి.
- వీటికి సంబంధించిన **5** ప్రశ్నలు ఇవ్వాలి.
- ఇచ్చిన పేరాను చదివి ప్రశ్నలకు జవాబులు రాయడం/ ప్రశ్నలను తయారు చేయడం/ బహుళైచ్ఛిక ప్రశ్నలవంటివి ఇవ్వవచ్చు.
- ఒక్కో ప్రశ్నకు **1** మార్కు

2. **పరిచిత పద్యం** 1x5=5

**మార్కులు**

- పరిచిత పద్యం ప్రశ్నలో పాఠ్యపుస్తకంలోని చుక్క (*) గుర్తు ఉన్న పద్యాలను మాత్రమే ఇవ్వాలి.
- ఏదైనా ఒక అంశాన్ని ఇంటర్నల్ ఛాయిస్ గా ఇవ్వాలి.
- అనగా పద్యం పూరించమనే ప్రశ్నలు **2** ఇచ్చి ఒకటి రాయమనాలి.
  లేదా పద్యం ఇచ్చి భావం రాయమనే ప్రశ్నలు **2** ఇచ్చి ఒకటి రాయమనాలి.
  లేదా పద్యం తారుమారుగా ఇచ్చి వరుసక్రమంలో రాయమనాలి.
- ఈ ప్రశ్నకు **5** మార్కులు

3.**అపరిచిత పద్యం/ గద్యం/ గేయం/ కవిత** 5x2=10 **మార్కులు**

- ఈ ప్రశ్నలో అపరిచిత గద్యంగాని, అపరిచిత పద్యంగాని ఏదో ఒకటి మాత్రమే ఇవ్వాలి.
- ఆ గద్యం/పద్యం కు సంబంధించిన ప్రశ్నలు **5** ఇవ్వాలి.
- ఈ **5** ప్రశ్నలు ఒకటి లేదా రెండు వాక్యాలలో జవాబులు రాసేలా ఉండాలి.
- అపరిచిత గద్యం ఇస్తే అది వైజ్ఞానిక లేదా సామాజిక లేదా పర్యావరణ సంబంధితమైనదిగా ఉండాలి.
- వాక్యాలతో కూడిన పేరా /సంభాషణ /లేఖ వంటివి ఇవ్వవచ్చు.

- అపరిచిత పద్యం ఐతే ఆ పద్యం సరళమైనదిగా, సులభమైనదిగా బాగా ప్రాచుర్యం పొందిన వేమన/ సుమతీ శతకాల నుండి మాత్రమే ఇవ్వాలి. సరళమైన కవిత లేదా గేయం కూడ ఇవ్వవచ్చు.
- ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు

**II.వ్యక్తీకరణ - సృజనాత్మకత :**

<u>1. **లఘు సమాధాన ప్రశ్నలు** (Short Answers)</u> : 4x4=16 **మార్కులు**

- రెండు పద్యభాగం నుండి, రెండు గద్యభాగం నుండి మొత్తం నాలుగు ప్రశ్నలు ఉండాలి.
- వీటిలో ఒక ప్రశ్న తప్పనిసరిగా కవి / రచయిత పరిచయంకు సంబంధించిన ప్రశ్న ఉండాలి.
- ఒక్కొ ప్రశ్నకు **4** మార్కులు.

<u>**2. వ్యాసరూప ప్రశ్నలు** (Essay type answers) :</u> 2x**8**=16 **మార్కులు**

- ఇందులో ఒక ప్రశ్న పద్యభాగం నుండి, ఒక ప్రశ్న గద్యభాగం నుండి, ఒక ప్రశ్న సృజనాత్మకతకు చెందినదై ఉండాలి.
- మొత్తం **3** ప్రశ్నలకు ఇంటర్నల్ ఛాయిస్ ఇవ్వాలి.
- పద్యభాగంలో రెండు ప్రశ్నలు ఇచ్చి ఒక ప్రశ్నకు జవాబు రాయమనాలి, గద్యభాగంలో రెండు ప్రశ్నలు ఇచ్చి ఒక ప్రశ్నకు జవాబు రాయమనాలి.
- ఈ ప్రశ్నలు పాఠ్యపుస్తకంలో ఉన్నవి ఉన్నట్టుగా ఇవ్వరాదు.
- ఈ ప్రశ్నల స్వభావం విశ్లేషణాత్మకంగా అభిప్రాయాన్ని తెలిపే విధంగా, వ్యాఖ్యానించేలా, సారాంశాన్ని తెలిపే విధంగా తగిన కారణాలను సమర్థిస్తూ లేదా విభేదిస్తూ రాసే విధంగా, ప్రత్యక్ష భాగస్వామి అయినపుడు స్పందించే విధంగా విద్యార్థి ఆలోచించి సొంతంగా రాసే విధంగా ప్రశ్నలు ఇవ్వాలి.
- ప్రతి ప్రశ్నకు **8** మార్కులు

<u>**3.**. **సృజనాత్మకత ప్రశ్నలు:**</u> 1x**8**=**8 మార్కులు**

- సృజనాత్మకతలో మూడు ప్రశ్నలు ఇచ్చి, ఒక ప్రశ్నకు సమాధానం రాయమనాలి.
- సృజనాత్మకతకు సంబంధించిన ప్రశ్నలో వివిధ రకాల సృజనాత్మక అంశాల ఆధారంగా (ఆహ్వానపత్రం/లేఖ/ప్రశ్నావళి(Interview)/కథ/ సంభాషణ/పోస్టరు మొదలగునవి) ప్రశ్నలు ఇవ్వాలి.
- సృజనాత్మకత ప్రశ్నకు **8** మార్కులు.

Part-B 20x1=20 **మార్కులు**

- Part-B నందు భాషాంశాలకు చెందిన ప్రశ్నలు ఇవ్వాలి.
- ఇందులో **10** ప్రశ్నలు పదజాలానికి సంబంధించినవి, **10** ప్రశ్నలు వ్యాకరణాంశాలకు సంబంధించినవి ఇవ్వాలి.
- పదజాలానికి సంబంధించిన ప్రశ్నలలో మొదట తప్పనిసరిగా రెండు పదాలు ఇచ్చి వాటిలో సొంత వాక్యాలు రాయమని ఇవ్వాలి.
- మిగతా **8** ప్రశ్నలు పర్యాయ పదాలు, నానార్థాలు, అర్థాలు, వ్యుత్పత్త్యర్థాలు, ప్రకృతి – వికృతులకు చెందిన ప్రశ్నలు ఇవ్వాలి.
- ఈ ప్రశ్నలు పాఠ్యాపుస్తకములోనివై ఉండాలి.
- వ్యాకరణాంశ ప్రశ్నలు **10** వ తరగతి వరకు పరిచయం చేసిన వ్యాకరణాంశాలలో ఇవ్వాలి.
- అనగా భాషా భాగాలు/ విభక్తి ప్రత్యయాలు /సంశ్లిష్ట వాక్యాలు/ సంయుక్త వాక్యాలు/ సమాపక/ అసమాపక క్రియలు/ సంధి పదాలు విడదీయడం, కలుపడం/ సమాసాలు (ద్విగు, ద్వంధ) మొదలగు అంశాలకు సంబంధించిన ప్రశ్నలు ఇవ్వాలి.
- వీటిని బహుళైచ్ఛిక (MCQ) ప్రశ్నలుగా ఇవ్వాలి.
- ఒక్కొ ప్రశ్నకు **1** మార్కు.

# తెలుగు (ద్వితీయ భాష)

## మాదిరి ప్రశ్నాపత్రం

### 10వ తరగతి

**తరగతి: 10** **గరిష్ఠ మార్కులు: 80** **సమయం: 3.00** గంటలు

---

**మార్కులు: 60** పార్టు-ఎ **సమయం: 2.30** ని.లు

**విద్యార్థులకు సూచనలు:**

1. **జవాబులు రాయడానికి 2** గంటల **30** నిమిషాలు **ఉపయోగించాలి.**
2. **పార్ట్.** 'బి' చివరి **30** నిమిషాలలో **పూర్తిచేసి, పార్ట్** 'ఎ' **జవాబు పత్రినికి జతచేయాలి.**

***

I. **అవగాహన - ప్రతిస్పందన** (20 **మార్కులు**)

**అ) కింది పేరా చదువండి. ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** 5 × 1 = 5

వ్యాపారస్తుడు రంగడి రిక్షా ఎక్కుతూ**, "**చౌరస్తాకు తీసుకువెళ్ళు**"** అన్నాడు**.** అతను చౌరస్తాలో దిగి రంగడి చేతిలో నాలుగణాల బిళ్ళ పెట్టి వెళ్ళిపోయాడు**.** రంగడు ఇంటికి చేరుకుని రిక్షా మూలకు చేరుస్తుండగా రిక్షాలోంచి ఒక బరువు గల సంచి కిందపడింది**.** 'మిణుగు మిణుగుమంటున్న దీపాన్ని పెద్దది చేసి**,** సంచిని చేతిలో పట్టుకుని లోనికెళ్ళి తెరిచి చూశాడు**.** సంచి నిండా ముత్యాలున్నాయి**.** చౌరస్తాలో రిక్షా దిగి వెళ్ళిన వ్యక్తి ముత్యాల వర్తకుడనీ**,** అతడే సంచి మరిచిపోయి ఉంటాడనీ రంగడు నిశ్చయించుకున్నాడు**.**

**ప్రశ్నలు:-**

**1.** రంగడి రిక్షా ఎవరు ఎక్కారు**?**

**2.** రిక్షాలోంచి ఏమి పడింది**?**

**3.** సంచిలో ఏమి ఉన్నాయి**?**

**4.** రంగడు ఏమని నిశ్చయించుకున్నాడు**?**

**5.** వ్యాపారస్తుడు రంగడి చేతిలో ఏమి పెట్టాడు**?**

**ఆ) కింది పద్యాలలో ఒక పద్యాన్ని పూరించండి.** 1 x 5 = 5

**6.** సత్యం బెప్పుదు **...............................................................................................................**

**...............................................................................................................................**

**...............................................................................................................................**

**.......................................................................................................................** సర్వేశ్వరా**!**

**(లేదా)**

సిరిగల వాని కెయ్యెడల**................................. ...........................................................................**

**............................................................ ............................................................**

**............................................................ ............................................................**

**...................................................................................................** ఫలంబు భాస్కరా**!**

**ఇ) కింది గద్యాన్ని చదువండి. ప్రశ్నలను తయారు చేయండి.** 5× 2 = 10

గోలకొండ కోటను గొర్రెల కాపరుల కొండ అని పిలిచేవారు**.** అదే గొల్లకొండ**,** గోల్కొండగా మారింది**.** ఇది తెలంగాణాలో హైదరాబాద్ లో ఉన్నది**.** గోల్కొండ కోట నిర్మాణం జరిగి దాదాపు **500** సంవత్సరాలు గడిచాయి**.** ఎన్ని విపత్తులు వచ్చినా**,** ఎన్ని రాజ్యాలు దండెత్తినా తట్టుకొని నిలబడింది**.** ఈ కోట **10** కిలో మీటర్ల పరిధిలో **87** చంద్రాకార బురుజులు ఉన్నాయి**. 8** ప్రధాన ద్వారాలూ**,** నాలుగు వంతెనలు**,** అనేక రాజ మందిరాలూ**,** ఆలయాలు**,** మసీదులతో నేటికీ ఎంతో వైభవంగా కనిపిస్తున్నది**.**

**7. .......................................................................................................................**

**8. .......................................................................................................................**

**9. .......................................................................................................................**

**10. .......................................................................................................................**

**11. .......................................................................................................................**

II. **<u>వ్యక్తీకరణ - సృజనాత్మకత</u>** (32 **మార్కులు**)

**అ) కింది ప్రశ్నలకు 4 నుండి 6 వాక్యాలలో జవాబులు రాయండి.** 4 x 4 = 16

**12.** డాక్టర్ సి. నారాయణరెడ్డి గురించి మీకు తెలిసిన విషయాలు రాయండి.

**13.** "తేనెటీగ సంపాదించిన తేనె బాటసారి పాలైంది కదా!" మరి మీరు సంపాదించిన ధనాన్ని మీరు ఏమి చేస్తారు?

**14.** "సంస్కృతీ, నాగరికతలకు పునాదులు పల్లెపట్టులు" అని పొడుపు కథలు పాఠంలో ఉన్నది కదా! ఎట్లాగో రాయండి.

**15.** చదువు మన జీవిత గమనాన్ని ఏవిధంగా మారుస్తుందో మీ మాటల్లో రాయండి.

**ఆ) కింది ప్రశ్నలకు పది వాక్యాలలో జవాబులు రాయండి.** 2 x 8 = 16

**16.** "ఎంత పీల్చినా గాలికి ఎప్పుడైనా కోత ఉన్నదా" అని కవి ఎందుకన్నాడో వివరించండి.

**(లేదా)**

శతక పద్యాలు చదవడం వల్ల ఏయే లక్షణాలు పెంపొందుతాయి?

**17.** భాగ్యరెడ్డి వర్మ మంచి నాయకుడిగా పేరు తెచ్చుకున్నాడు కదా! మీకు కూడా మంచి పేరు రావాలంటే మీరు ఏమి చెయ్యాలనుకుంటున్నారో రాయండి.

**(లేదా)**

"తెలుగు మహిళ" పాఠం చదివారు కదా! తల్లి తమ సంతానానికి ఏ విధమైన ఆదర్శాలు బోధిస్తుందో వివరించండి.

**ఇ) సృజనాత్మకత** (8 **మార్కులు**)

**అ) కింది ప్రశ్నల్లో ఏదైనా ఒక ప్రశ్నకు జవాబు రాయండి.** 1 x 8 = 8

**18.** "సమాజంలో సాంఘిక దురాచారాలను తొలగించాలి" అనే విషయాన్ని తెలియజేస్తూ పోస్టర్ తయారు చేయండి.

**19.** సమాజంలో మీకు సేవలందించే వారి గురించి తెలియజేస్తూ మీ మిత్రునికి లేఖ రాయండి.

**20.** మీ పాఠశాలలో మీరు గీసిన చిత్ర ప్రదర్శన కార్యక్రమానికి ఒక చిత్రకారున్ని ఆహ్వానిస్తూ, ఆహ్వాన పత్రాన్ని తయారుచేయండి.

# తెలుగు (ద్వితీయ భాష)

## మాదిరి ప్రశ్నాపత్రం

### 10వ తరగతి

**మార్కులు: 20** పార్టు-బి **సమయం: 30 ని.లు**

---

**సూచనలు**: **1.** అన్ని ప్రశ్నలకు సమాధానాలు నిర్దేశించిన స్థలంలోనే రాయాలి.
**2.** పూర్తి చేసిన పార్టు-బి పత్రాన్ని పార్టు-ఎ సమాధాన పత్రంలో జతపరచండి.

* * *

**I. భాషాంశాలు** (20 **మార్కులు**)

**అ) పదజాలం** (10 **మార్కులు**)

**కింది పదాలు ఉపయోగించి సొంత వాక్యాలు రాయండి.** 2 x 1 = 2

**1.** ఉల్లాసం: ..............................................................................................................

**2.** సఖుడు: ..............................................................................................................

**కింది ప్రశ్నలకు సరైన జవాబును గుర్తించి** (A / B / C / D) **సంకేతాన్ని బ్రాకెట్లలో రాయండి.** 8 x 1 = 8

**3.** జంతువులపై కరుణ చూపాలి. **[ ]**
**(**గీత గీసిన పదానికి అర్థం**)**

**(A)** దానం **(B)** దయ

**(C)** దశ **(D)** దర్శనం

**4.** ప్రతివ్యక్తి ఓ లక్ష్యముతో పని చేయాలి. **[ ]**
**(**గీత గీసిన పదానికి అర్థం**)**

**(A)** యుద్ధం **(B)** శబ్దం

**(C)** గురి **(D)** ఎల్లప్పుడు

**5.** 'అంబుధి'లో నీరు ఉప్పుగా ఉంటుంది. [ ]

(గీత గీసిన పదానికి పర్యాయపదాలు)

**(A)** ఆకాశం, గగనం **(B)** గృహం, నిలయం

**(C)** మాట, పలుకు **(D)** సముద్రం, సంద్రం

**6.** ఎండాకాలం పయము ను ఎక్కువగా వాడుతాము [ ]

(గీత గీసిన పదానికి పర్యాయపదాలు)

**(A)** పాలు, క్షీరము **(B)** నీరు, ఉదకము

**(C)** పరమాన్నం, పాయసం **(D)** చారు, రసం

**7.** 'కుడుచు' పదానికి నానార్థాలు గుర్తించండి. [ ]

**(A)** తిను, తాగు **(B)** గుహ, అడవి

**(C)** తామర, శంఖం **(D)** మేఘం, చీకటి

**8.** "సంతోషం, స్నేహం" నానార్థాలుగా గల పదం [ ]

**(A)** కోతి **(B)** మూతి

**(C)** ప్రీతి **(D)** నూతి

**9.** 'పుస్తకం' పదానికి వికృతి పదం [ ]

**(A)** బాస **(B)** పానం

**(C)** బత్తి **(D)** పొత్తం

**10.** "కస్తి" పదానికి ప్రకృతి పదం [ ]

**(A)** కష్టం **(B)** కథ

**(C)** ఆధారం **(D)** గుణం

**ఆ. వ్యాకరణాంశాలు** (10 **మార్కులు**)

**కింది ప్రశ్నలకు సరైన జవాబును గుర్తించి** (A / B / C / D) **సంకేతాన్ని బ్రాకెట్లలో రాయండి.** 10x1=10

**11.** వైష్ణవి చక్కగా చదువుకుంటుంది. **[ ]**

**(**గీత గీసిన పదం ఏ భాషాభాగం**)**

**(A)** సర్వనామము **(B)** నామవాచకం

**(C)** క్రియ **(D)** విశేషణము

**12.** అమీనా టీచర్ పాఠం చెబుతున్నది. **[ ]**

**(**క్రియా పదాన్ని గుర్తించండి**)**

**(A)** అమీనా **(8)** చెబుతున్నది

**(C)** పాఠం **(D)** టీచర్

**13.** రాజు, రాము ........................ బహుమతి కొన్నాడు. **[ ]**

**(**విభక్తి ప్రత్యయాన్ని గుర్తించండి**)**

**(A)** చే **(B)** కంటె

**(C)** కొరకు **(D)** లో

**14.** శివాని .................... విహార యాత్రలు చేయాలంటే చాలా ఇష్టం. **[ ]**

**(**విభక్తి ప్రత్యయాన్ని గుర్తించండి.**)**

**(A)** కి **(B)** వలన

**(C)** ను **(D)** కంటె

**15.** చార్మినార్ ను కులీ కుతుబ్ షా చాలా పటిష్టంగా నిర్మించాడు. **[ ]**

**('**కర్త**'** పదాన్ని గుర్తించండి**).**

**(A)** చార్మినార్ **(B)** నిర్మించాడు

**(C)** కులీ కుతుబ్ షా **(D)** పటిష్టంగా

**16.** పద్మజ పుస్తకం తీసింది. పద్మజ కవితలు రాసింది. [ ]

**(**సంక్లిష్ట వాక్యంగా మార్చండి**)**

**(A)** పద్మజ పుస్తకం తీసినందుకు కవితలు రాసింది

**(B)** పద్మజ పుస్తకం తీసినందువల్ల కవితలు రాసింది.

**(C)** పద్మజ పుస్తకం తీసి కవితలు రాసింది.

**D)** పద్మజ పుస్తకంలో కవితలు రాసింది.

**17.** రథానికి నాలుగు చక్రాలు ఉన్నాయి. [ ]

**(**గీత గీసిన పదం ఏ సమాసం**)**

**(A)** ద్వంద **(B)** తత్పురుష

**(C)** బహు వ్రీహి **(D)** ద్విగు

**18.** మా నాన్న సంతలో కూరగాయలు తెచ్చాడు. [ ]

**(**ద్వంద సమాస పదాన్ని గుర్తించండి.**)**

**(A)** వెళ్ళి **(B)** కూరగాయలు

**(C)** నాన్న **(D)** తెచ్చాడు

**19.** "ఎప్పుడెప్పుడు" పదాన్ని విడదీయండి [ ]

**(A)** ఎప్పుడు **+** ఎప్పుడు **(B)** ఎప్పు **+** డెప్పుడు

**(C)** ఎప్పు **+** ఎప్పుడు **(D)** ఎప్పుడెప్పు **+** డు

**20.** దొంగలకు **+** ఇత్తురో పదాన్ని కలపండి. [ ]

**(A)** దొంగల ఇత్తురో **(B)** దొంగ లొత్తురో

**(C)** దొంగలకిత్తురో **(D)** దొంగలకుఇత్తురో